మినీ స్టేడియం నిర్మాణానికి కృషి

మిరుదొడ్డి ప్రభుత్వ కళాశాలలో స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

మిరుదొడ్డి, నవంబర్ 25 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగంలో నైపుణ్యాన్ని పెంపొందించుకొని వివిధ రంగాల్లో రాణించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మిరుదొడ్డి టౌన్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మినీ స్టేడియం నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాలలోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రిన్సిపాల్, లెక్చరర్లు ఎమ్మెల్యేకు వినతి పత్రం అం దజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ తుమ్మల బాల్‌రాజు, మాజీ ఎంపీటీసీ గొట్టం బైరయ్య, నాయకులు, ఐలయ్య, కొండ ల్ రెడ్డి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

మిరుదొడ్డి మండలంలో అల్వాలలో ఇటీవల బీఆరెస్ గ్రామ మాజీ అధ్యక్షుడు నమిలే ప్రభాకర్‌చారి, కాసులాబాద్‌లో ముత్యాల బాలయ్య మృతి చెందారు. సోమవారం మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ భాస్కరాచారి, మాజీ వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యనారాయణ, నాయకుడు కొమురయ్య పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీకి పరామర్శ

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), నవంబర్ 25 : అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బాల మల్లేశం గౌడ్ ఇటీవల తేనెటీగల దాడిలో తీవ్రంగా గాయపడ్డారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గాయపడిన మాజీ ఎంపీటీసీ బాల మల్లేశం గౌడ్‌ను పరామర్శించి ఓ దార్చారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జీడిపల్లి రవి, మాజీ ఎంపీపీ పంజాల కవితా శ్రీనివాస్ గౌడ్, నాయకులు వెంకట్‌రెడ్డి, బాలకృష్ణ పాల్గొన్నారు.

సర్వేలో డాటా ఎంట్రీ చాలా కీలకం

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

బెజ్జంకి, నవంబర్ 25 : సమగ్ర కుటుంబ సర్వేలో సేకరించిన డాటా నమోదు చేయడం చాలా కీలకమని, సర్వే డాటా నమోదులో ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శంగా నిర్వహించాలని కలెక్టర్ మనుచౌదరి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సర్వే నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు. అనంతరం కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో కంప్యూటర్లు, గ్రంథాలయం లేదని విద్యార్థులు తెలుపగా అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఆయన వెంట ఎంపీడీవో ప్రవీణ్, ఎంఈవో మహతిలక్ష్మి, ప్రత్యేకాధికారి శ్వేత, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

సమస్యలపై అదనపు కలెక్టర్‌కు వినతి

అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌కు వినతి పత్రం అందజేస్తున్న సభ్యులు

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 25 : గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సోమవారం తెలంగాణ రెసిడెన్షియల్ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. మౌ లిక వసతులతో పలు సమస్యలను అదనపు కలెక్టర్‌కు విన్నవించారు. జిల్లా అధ్యక్షుడు జాలిగామ నర్సింగరావు, తుడం దశరథం, కవితారెడ్డి, బాలకృష్ణ, మల్లేశం తదితరులు ఉన్నారు.

పారిశుధ్య సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులా రాజనర్సు

సిద్దిపేట, నవంబర్ 25: పట్టణంలో నెలకొన్న పారిశుధ్య సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేర్గు మంజులా రాజనర్సు అన్నారు. సోమవారం మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం చైర్‌పర్సన్ మంజులా రాజనర్సు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎజెండాలోని 15 అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఏక గ్రీవంగా ఆమోదం తెలిపారు. ఐదవ వార్డు కౌన్సిలర్ వినోద్ మాట్లాడుతూ కోర్టు కేసులు ఉన్నవాటికి, బఫర్‌జోన్‌లో ఉన్నవాటికి పర్మిషన్లు ఇస్తూ టౌన్ ప్లానింగ్ అధికారులు ఇష్టా రీతిన వ్యవహరిస్తున్నారన్నారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ సభ్యులకు తెలిపారు. సిద్దిపేటలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసి కమిషనర్‌గా పదోన్నతిపై వెళ్తున్న మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సతీశ్ కుమార్‌ను పాలకవర్గం సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, మున్సిపల్ కమిషనర్ ఆశిత్ కుమార్, ధర్మవరం బ్ర హ్మం, గ్యాదరి రవీందర్, యోగేశ్వర్, మల్లికార్జున్, సాయన్న గారి సుందర్, అరవింద్ రెడ్డి, నాగరాజు రెడ్డి, సాయిశ్వర్ గౌడ్, సతీష్, విఠోబా, బర్ల మల్లికార్జున్,భాగ్యలక్ష్మి శ్రీనివాస్, సంధ్య శ్రీకాంత్, దీప్తి నాగరాజు, రేణుకా తిరుమల్ రెడ్డి, అడగట్ల కావేరి అంజి, శోభా రఘురాం, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

పోషకాహార లోపం ఉన్న బాలబాలికలను గుర్తించాలి

మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పల్వన్ కుమార్

సిద్దిపేట, నవంబర్ 25 : అనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఐదు నుంచి ఏడో తరగతి చదువుతున్న విద్యార్థులకు డిసెంబర్ 10 వరకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పల్వాన్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో టీఆర్ఎస్కే వైద్యాధికారులకు ఆరోగ్య కార్యకర్తల పనితీరుపైన సమీక్ష నిర్వహించారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న వారిని గుర్తించి జిల్లాలోని ఎన్ఆర్సీ నేషనల్ రీహబిలిటేషన్ సెంటర్‌కు పంపించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీకళ, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్, వైద్య అధికారులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై పోక్సో కేసు

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 25 : మద్దూరు మండల పరిధిలోని ఓ బాలికపై కొమురవెల్లికి చెందిన ఓ వ్యక్తి లైంగిక వేధింపులకు పాల్పడడంతో బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దూరపు బంధువుల కుటుంబానికి చెందిన బాలికకు మాయమాటలు చెప్పాడు. ఆ బాలిక గర్భం దాల్చినట్లు తెలిసింది. నిందితుడి కోసం గాలింపు సాగిస్తున్నారు.

దొంగలు అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ పురుషోత్తంరెడ్డి

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 25 : పందులు దొంగతనం చేస్తూ జల్సాలు చేస్తున్న దొంగలను సోమవారం కుకునూరుపల్లి పోలీసులు అరెస్టు చేశారు. పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో గజ్వేల్ ఏసీపీ పురుషోత్తంరెడ్డి నిందితుల వివరాలు వెల్లడించాడు. భద్రాది కొత్తగూడెం జిల్లాకు చెందిన మూడో సురేశ్‌కుమార్, నల్గొండ రాము, మేడ వీరన్న, నల్గొండ వీరన్న, మోతె సాదుల్లా, నూనె రమేశ్ కొడకండ్ల శివారులో ఫిర్యాదిక్షీరసాగరం స్వామికి సంబంధించిన 35 తెల్ల పందులను ఎత్తుకెళ్లి అమ్ముకునేందుకు సిద్దిపేట వైపు వెళ్తున్న క్ర మంలో కుకునూరుపల్లి పోలీసులు నలుగురి అరెస్టు చేయగా, మోతె సాదుల్లా, నూనె రమేశ్‌లు పరారీలో ఉన్నట్లు తెలిపారు. తోగుట సీఐ లతీఫ్, కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

'పెద్దమ్మ తల్లి దీవెనలతో న్యాయమే గెలుస్తుంది'

ధ్వజస్తంభ విగ్రహప్రతిష్ఠలో మాజీమంత్రి హరీశ్‌రావు

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 25 : ఆపెద్దమ్మ తల్లి దీవెనలతో న్యాయమే గెలుస్తుందని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. కుకునూరుపల్లి మండలంలోని ముద్దాపూర్‌లో ముదిరాజ్‌ల కుల దైవం పెద్దమ్మ-పెద్దిరాజుల విగ్రహప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా సోమవారం ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమానికి మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతుకు గౌరవం పెంచిండన్నారు. రైతులకు కావాల్సిన నీళ్లు కాళేశ్వరం ద్వారా పారించుండు. రైతుబంధు పేరుతో పెట్టుబడి సాయం అందించిండు. పండిన ప్రతి గింజనూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొన్నడు. దీంతో రైతు ఆదాయం పెరిగడంతో పాటు రైతు ఖదర్ పెరిగింది. కేసీఆర్ ఉన్నప్పుడు భూముల ధర ఎట్లెట్ల పెరిగిందో కేసీఆర్ దిగిపోగానే ఇప్పుడు దిగుతూ వస్తుందన్నారు. ముదిరాజ్‌లకు మిషన్ కాకతీయ ద్వారా చెరువులన్నీ బాగుచేసి ఆగస్టు నెలలో చేపపిల్లలను వదిలి ముదిరాజ్‌ల గౌరవం పెంచిండన్నారు. ఇప్పుడు నెల వచ్చిన ఎక్కడ పూర్తిగా చేపపిల్లలు వదలలేదన్నారు. మార్పు మార్పు అంటూ కొత్తగా వచ్చిన మార్పు ఏం రాలేదని కేసీఆర్ ఇచ్చిన రైతుబంధు బంద్ అయిందని, కేసీఆర్ కిట్ బంద్ అయిందని, బతుకమ్మ చీరలు బంద్ అయ్యాయని, న్యూట్రిషన్ కిట్ బంద్ అయిందని, ఇట్లా కేసీఆర్ ఇచ్చిన పథకాలు ఒక్కొక్కటి బంద్ చేసి మనల్ని వెనక్కి పట్టిస్తుండన్నారు. కేసీఆర్ మంజూరు చేసిన అభివృద్ధి పనులను రద్దు చేస్తుండని, ఆ పెద్దమ్మ తల్లి దీవెనలతో న్యాయమే గెలుస్తుందన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ రాష్ట్ర వర్కిం గ్ ప్రెసిడెంట్ దేవి రవిందర్, ఎన్ఆర్‌జీఎస్ స్టేట్ మాజీ కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణరవీందర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, బీఆర్ఎస్ ఉమ్మడి కొండపాక మండలాధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్, మల్లం ఐల య్య, చిక్కుడు భాను, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని అధికారులు

- కార్యాలయంలో అధికారులు లేక వెనుదిరుగుతున్న సందర్శకులు

మధ్యాహ్నం 12గంటల వరకు తెరుచుకోని ఎంపీడీవో చాంబర్

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 25 : మండల పరిపాలనకు ఆయువుపట్టుగా నిలిచేటువంటి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వర్తించే ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సోమవారం మధ్యాహ్నం 12 గంటలు దాటినా కిందిస్థాయి ఉద్యోగులు మినహా మండల స్థాయి అధికారులు కార్యాలయానికి రాలేదు. జూనియర్ అసిస్టెంట్, టైపిస్టు మాత్రమే సమయానికి విధులకు హాజరయ్యారు. దీంతో కార్యాలయంలోని అధికారుల చాంబర్‌లను మూసివేశారు. 12 గంటల తర్వాత ఎంపీడీవో రామ్మోహన్ కార్యాలయానికి చేరుకున్నారు. కాగా, వివిధ పనుల కోసం నిత్యం పలు గ్రామాల నుంచి అనేక మంది మండల పరిషత్ కార్యాలయానికి వచ్చారు. కార్యాలయంలో అధికారులు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు నిరాశగా వెనుదిరుగుతున్నారు. మండల పరిషత్ కార్యాలయం బాస్‌గా వ్యవహరించే ఎంపీడీవో గ్రామాల పర్యటనలకే పరిమితమవుతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. వివిధ శాఖల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన ఎంపీడీవో కేవలం ఉపాధిహామీ పథకం పనులకు మాత్రమే పరిమితమవుతూ మిగతా శాఖలను నిర్లక్ష్యం చేస్తున్నట్లు కింది స్థాయి ఉద్యోగులు గుసగుసలాడుతున్నారు. గ్రామాల పర్యటనతో రోజంతా పబ్బం గడుపుకొంటున్నారని పలువురు పెదవి విరుస్తున్నారు. కార్యాలయ ఉద్యోగులపై ఎంపీడీవో అజమాయిషీ లేకపోవడంతో కొంతమంది ఉద్యోగులు తమ ఇష్టారీతిన విధులకు హాజరువుతున్నారు. ఎంపీడీవోతో పాటు ఎంపీవో, ఎంఈవో, పీఆర్, మిషన్ భగీరథ ఏఈలు గ్రామాల పర్యటనలకు వెళ్లినప్పుడు మూవ్‌మెంట్ రిజిస్టర్లను మెయింటెన్ చేయాల్సి ఉన్నప్పటికీ వాటిని ఆచరణలో మాత్రం పెట్టడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఎంపీడీవోతో పాటు మండల ప్రజా పరిషత్ అధికారులు మండల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో రామ్మోహన్‌ను వివరణ కోరగా, ప్రతి రోజు గ్రామాల పర్యటనలు ముగించుకొని మాత్రమే కార్యాలయానికి వస్తామని, ఆ తర్వాత కార్యాలయంలో జనానికి అందుబాటులో ఉంటామని తెలిపారు.

రాష్ట్రస్థాయి కరాటేలో విద్యార్థుల ప్రతిభ

గజ్వేల్, నవంబర్ 25: ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీస్ విద్యానికేతన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు పెద్దపల్లి జిల్లాలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ కరాటే పోటీల్లో పదో తరగతి చదువుతున్న సాయిచరణ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అండర్-74 బరువులో రాష్ట్రస్థాయిలో నాలుగో స్థానంలో నిలిచారు. బాలికల విభాగంలో ఈక్ర ఫాతిమా-40 బరువు విభాగంలో రాష్ట్ర స్థాయిలో నాలుగో స్థానాన్ని సాధించింది. కరాటేలో విద్యార్థులకు గైడ్ చేసిన ఉపాధ్యాయుడు నరేందర్‌తో పాటు విద్యార్థులను యాజమాన్యం అభినందించింది.

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 25 : ఎస్‌జీఎఫ్ మెదక్ ఉమ్మడి జిల్లా జోనల్ స్థాయి బాక్సింగ్ క్రీడాపోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ సాధించిన కొండపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం ప్రధానోపాధ్యాయుడు సముద్రాల శ్రీనివాస్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండపాక ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ క్రీడాపోటీల్లో పాఠశాల నుంచి వివిధ కేటగిరిలో ఎనిమిది రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌కు ఎంపిక య్యారని తెలిపారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ నర్రా భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, ఏఏపీసీ చైర్మన్ శ్రీమతి భూలక్ష్మి రమేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్

విజ్ఞానశాస్త్రంపై ఆసక్తి పెంచుకోవాలి

ప్రాజెక్టులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

హుస్నాబాద్, నవంబర్ 25 : మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విజ్ఞానశాస్త్రంపై విద్యార్థులు ఆసక్తిని పెంచుకొని అందులో ప్రతిభను కనబర్చాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్ అన్నారు. సోమవారం హుస్నాబాద్‌లోని కేర శ హైస్కూల్‌లో జరిగిన సైన్స్‌ఫెయిర్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చిన్న చిన్న ప్రయోగాల ద్వారా కొత్త వస్తువులను, రసాయనాలను తయారు చేయడం హర్షణీయమన్నారు. విద్యార్థిదశలోనే విజ్ఞానశాస్త్రంపై మక్కువ పెంచుకొని పెద్ద శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. అనంతరం విద్యార్థు లు ప్రదర్శించి వివిధ ప్రాజెక్టులను పరిశీలించారు. మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితా రెడ్డి, కౌన్సిలర్ పున్న లావణ్యసది, ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్, కరస్పాండెంట్ అల్లె శైలేందర్ పాల్గొన్నారు.

మత్స్యకారులను నిండా ముంచుతున్న కాంగ్రెస్

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్

రంగనాయక సాగర్ రిజర్వాయర్‌ను సందర్శించి, నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిన్నకోడూర్, నవంబర్ 25: ముదిరాజ్ మత్స్యకారుల భవిష్యత్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిన్నాభిన్నం చేయాలని చూస్తున్నాడని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. చిన్నకోడూరు మండలం రంగనాయక సాగర్‌ను మాజీ రైతుబంధు డైరెక్టర్ మెడికల్ వెంకటేశం, మాజీ ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు ఇట్టబోయిన శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్యలతో కలిసి జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ సందర్శించి నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ముదిరాజుల గురించి గొప్పలు చెప్పిన రేవంత్ రెడ్డి ఉచిత చేప పిల్లల పంపిణీ అన్యాయం చేస్తున్నాడని మండిపడ్డారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హరీశ్‌రావు ఆధ్వర్యంలో ముదిరాజ్ లకు నూతన సొసైటీలు ఏర్పాటు చేసి వంద శాతం సబ్సిడీతో ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేసి ముదిరాజ్ మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధిని కోరుకున్నారని తెలిపారు. అ కార్యక్రమంలో ముదిరాజ్ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు గౌరవేని సుమన్, సిద్దిపేట ముదిరాజ్ హక్కుల సాధన సమితి జిల్లా ఇన్‌చార్జి రాగుల రాజు, బీఆర్ఎస్ నాయకులు కొత్త శంకర్, పడిగే లింగం, పెడతనపల్లి నాగరాజ్, కొత్త బాలరాజ్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వం హామీలను అమలు చేయాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

హుస్నాబాద్, నవంబర్ 25 : ఏడాది కింద అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఏం చేయకుండానే విజయోత్సవాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉన్నదని, ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీల సంగతేంటో చెప్పాలని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సుద్దాల చంద్రయ్య, అయిలేని మల్లికార్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం హుస్నాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల హామీలను నెరవేర్చకుండానే ప్రజల దృష్టిని మళ్లించేందుకు విజయోత్సవాలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. ఆరు గ్యారెంటీలను మహారాష్ట్ర ప్రజలు తిప్పికొట్టారని, దీంతో కాంగ్రెస్ పరిస్థితి ఏమిటో అర్థమవుతుందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎండీ అన్వర్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరశురామ్, నాయకులు చిట్యాల సంపత్, శ్యామ్‌సుందర్, సునీత, సదానందం, రాజునాయక్, తదితరులు పాల్గొన్నారు.

'పశుగణన'కు రైతులు సహకరించాలి

జగదేవపూర్, నవంబర్ 25 : మండలంలోని ఆయా గ్రామాల్లో పశుగణనకు రైతులు సహకరించాలని మండల పశువైద్యాధికారిణి శ్వేత తెలిపారు. సోమవారం మండలంలోని లింగారెడ్డిపల్లె, జగదేవపూర్ గ్రామాల్లో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువుల గణను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమాన్ని మూడు నెలల పాటు కొనసాగుతుందన్నారు. ప్రతి రైతు తమ పాడిపశువుల వివరాల అందించాలన్నారు. సర్వేలో వెటర్నరీ అసిస్టెంట్ శ్రీనివాస్, ఓఎస్ హరిప్రసాద్, గోపాలమిత్రలు కనకస్వామి, యాదగిరి ఉన్నారు.

పొలాల్లోకి మురుగు రాకుండా చర్యలు తీసుకోవాలి

పంట పొలాల్లోకి వెళ్తున్న ప్లాస్టిక్ వ్యర్థాలు, మురుగు

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 25 : మండల కేంద్రమైన మద్దూరులోని మురుగు కాల్వల నీరు పచ్చని పంటపొలాలలోకి వెళ్లుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రెండేండ్లుగా గ్రామానికి చెందిన పబ్బతి బాలలక్ష్మి, పబ్బతి శ్రీనివాస్‌లకు చెందిన పంట పొలాలలోకి ప్లాస్టిక్ వ్యర్థాలతో పాటు మురుగునీరంతా చేరుకుంటుంది. దీనికితోడు సమీపంలోని వైకుంఠధామంలోకి సైతం మురుగు వెళ్తుండడంతో అంత్యక్రియలు జరుపుకోవడం కోసం గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. మురుగు రాకుండా చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రామ్మోహన్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.

అభయ యాప్‌పై అవగాహన కల్పించాలి

సిద్దిపేట టౌన్,నవంబర్ 25 : అభయ యాప్‌పై, విద్యార్థులకు, ఆటో డ్రైవర్లకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సిద్దిపేట ట్రాఫిక్ ఏసీపీ సుమన్‌కుమార్ సూచించారు. పోలీసులకు సోమవారం అభయ యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఆటోలో ప్రయాణించే మహిళలు, యువత, విద్యార్థులకు అభయ యాప్ రక్షణ కవచమన్నారు. ప్రయాణికులు ఆటోల్లో ప్రయాణిస్తున్న సమయంలో డ్రైవర్ ప్రవర్తనలో మార్పు కనిపించినా, ఏదైనా సంఘటన జరిగిన ఆటోలో ముద్రించిన క్యూర్ కోడ్‌ను స్కాన్ చేసి అభయను వినిగించుకోవాలని కోరారు. ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై గోపాల్‌రెడ్డి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

అయ్యప్ప సన్నిధిలో అన్నదానం ప్రారంభం

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్పస్వాములు

హుస్నాబాద్‌టౌన్, నవంబర్ 25 : హుస్నాబాద్ పట్టణంలోని సిద్ధేశ్వరస్వామి గుట్టపై వెలసిన అయ్యప్పసన్నిధిలో అన్నదాన కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ప్రతి ఏటా మండల పూజ నవంబర్ 25వతేదీ నుంచి జనవరి ఒకటి వరకు అయ్యప్పస్వాములకు ఆలయంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దాదాపు 22 ఏండ్లుగా ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటీ అ ధ్యక్షుడు ఆకుల వెంకట్ తెలిపారు. మాజీ మున్సిపల్ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, అయ్యప్ప స్వాములు చిత్తారి హన్మ, హన్మండ్ల బుచ్చిరెడ్డి, శివరామ్, సురేందర్ ఉన్నారు.

మహాపడి పూజ

వర్గల్‌లోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయం ఎదుట సోమవారం అయ్యప్పస్వామి మహాపడి పూజ నిర్వహించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు పాల్గొని పూజలు చేశారు. ఆయన వెంట ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, గజ్వేల్ పజ్ఞాపూర్ మున్సిపాల్ చైర్మన్ ఎన్సీ. రాజమౌళి, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఉన్నారు.

-వర్గల్, నవంబర్ 25

కార్తికశోభ

శ్రీగణేశ్ ఉత్సవ కమిటీ మారుతీనగర్ మూడోవార్డు సిద్దిపేటలో కార్తికమాసం చివరి సోమవారం సందర్భంగా దీపాలు వెలిగిస్తున్న మహిళలు

నాచగిరిక్షేత్రంలో..

వర్గల్ నాచగిరిశ్రీలక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో జరుగుతున్న కార్తిక దీపోత్సవం భక్తులకు ఆధ్యాత్మికానందాన్ని పంచుతున్నది. కార్తికమాసం చివరి సోమవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున సత్యదేవుని వ్రతాలు ఆచరించారు.

-వర్గల్, నవంబర్25

రోడ్ల పక్కన దుకాణాల తొలగింపు

గజ్వేల్, నవంబర్ 25 : గజ్వేల్‌లో 'రోడ్లపైనే అమ్మకాలు' చేపడుతున్నారంటూ నమస్తేలో ప్రచురితమైన కథనానికి మార్కె ట్ అధికారులు స్పందించారు. సోమవారం గజ్వేల్ పట్టణంలోని ఇందిరాపార్కు నుంచి అంగడి పేట హనుమాన్ ఆలయం వరకు రోడ్డు పక్కన కూరగాయలు అమ్ముతున్న వ్యాపారులను, దుకాణాలను మార్కెట్ అ ధికారులు, సిబ్బంది తొలిగించారు. రోడ్ల పక్కన కూరగాయలు అమ్మకుండా సమీకృత మార్కెట్‌లో అమ్ముకోవాలని సూచిస్తున్నారు. రోడ్ల పక్కన కూరగాయల దుకాణాలు పెట్టొద్దంటూ వ్యాపారులకు అవగాహన కల్పించారు.

నేడు ఎమ్మెల్యే 'పల్లా' పర్యటన

చేర్యాల, నవంబర్ 25 : జనగామ ఎమ్మెల్యే పల్లా ర